క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మాజీ ఎమ్మెల్యే విశ్వ, ప్రణయ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న నాయకులు

ఉరవకొండ: పట్టణానికి చెందిన పలువురు టీడీపీ ముఖ్య నేతలు గురువారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అనంతపురంలోని నివాసంలో నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, యువనేత ప్రణయ్‌రెడ్డి సమక్షంలో గుత్తి తన్వీర్, ప్రముఖ జ్యూవెలరీ షాపు నిర్వాహకులు కె. జాఫర్, గాజుల సతీష్ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, మైనార్టీ నాయకులు మీరంబాషా, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, నాయకులు సలీం, పామిడి జాకీర్, బళ్లారి ఆసీఫ్, వడ్ల సలీం, తాజు, అన్వర్, పామిడి నూర్, బెలగల్ షమ్ము, అంజి, భీమా, మల్లి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



నెరిమెట్లలో నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నెరిమెట్ల గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని సర్పంచ్ యోగేంద్రరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి నవశకానికి నాంది పలికారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ శోభ, ఉపసర్పంచ్ పర్వతప్ప, ఎంపీడీఓ అమృతరాజ్, పార్టీ రూరల్ కన్వీనర్ సుంకన్న, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, పెన్నహోబిళం మాజీ చైర్మన్ అశోక్, ఎర్రిస్వామిరెడ్డి, వ్యాసాపురం ఉలిగప్ప, ఈశ్వర్, హనుమప్ప, ముండాసు ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సీఎం కృషి

రాయదుర్గం: రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో కార్యదర్శి సునీత తో కలసి సిబ్బందికి యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. అధికారులు, పాలక పక్షం కలసి యార్డు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో ఆరోపణలకు తావు లేకుండా పన్ను వసూళ్లు చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు ఉత్పత్తులకు మార్కెట్‌యార్డు గిడ్డంగులు ఉపయోగించేలా చైతన్యం తీసుకురావాలన్నారు.

వాహనాల వేలంలో రూ.లక్షకు పైగా ఆదాయం

ఉరవకొండ: స్థానిక గుంతకల్లు రోడ్డు వద్ద ఉన్న సెబ్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాలను గురువారం అనంతపురం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలం వేశారు. తొమ్మిది ద్విచక్ర వాహనాలను వేలం నిర్వహించగా ఇందులో ఏడు ద్విచక్ర వాహనాలు పాటదారులు దక్కించుకున్నారు. వేలం ద్వారా రూ.1,00,890 ఆదాయం సమకూరినట్లు సెబ్ సీఐ మారుతిరావు తెలిపారు.

అంగన్‌వాడీ భవన మరమ్మతుకు నిధులు

కుందుర్పి: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి భవనాల మరమ్మతు నిమిత్తం నిధులు విడుదల చేసిందని సీడీపీఓ వనుజాక్కమ్మ తెలిపారు.గురువారం మండలంలోని అప్పిలేపల్లి గ్రామంలో సూపర్ వైజర్ సుశీలతో కలసి భవన మరమ్మతుపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబరు నెలాఖరులోగా మరమ్మతు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అతావుల్లా, ఎంపీటీసీ కెంచమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దీపారాధనోత్సవాలు



అలంకరణలో స్వామి సమాధి

బొమ్మనహాళ్: దర్గాహొన్నూరు సర్మస్ హుసేన్సీ స్వామి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా గురువారం మొదటి దీపారాధనోత్సవాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని పూలమాలలు సమర్పించి, చక్కెర చదివించారు. శుక్రవారం రెండో దీపారాధన నిర్వహిస్తామన్నారు.

ఓట్ల కోసమే టీడీపీ పాకులాట

- సీఎం జగన్‌తోనే సంక్షేమం
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

గుమ్మఘట్ట: ఓట్ల కోసమే టీడీపీ నాయకుల పాకులాటతున్నారే తప్ప ప్రజల సంక్షేమం కాదని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లకెర గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విప్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో ఉన్న మార్పును ప్రజలు గమనించాలని కోరారు. అర్హులందరికీ రాజకీయ సిఫారసులు లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనలో సంక్షేమ పథకాలకు రేట్లు ఫిక్సు చేసి అమ్ముకున్న నీచపు చరిత్ర ను గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం సీఎం జగన్ కృషి చేస్తుంటే చంద్రబాబు వారి జీవితాలను నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. అలాగే టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్న మురికి కాలవ శ్రీనివాసులు ఏం ఒరగబెట్టారో రాయదుర్గం ప్రజలకు తెలపాలన్నారు. తాళ్లకెర పంచాయతీకి రూ.34.66 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు రమేష్, అనిల్, పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీ కాంతారెడ్డి, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, బీటీపీ గోవిందు, గోనబావి ప్రతాప్‌రెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, బెస్త శ్రీరాములు,లోకన్న, కేఎం రాజు, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుమ్మఘట్ట మండలం తాళ్లకెరలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్‌కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ మండలం నెరిమెట్లలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గం మండలం వేపరాలలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న గౌని ఉపేంద్రరెడ్డి



డీ హీరేహాళ్ మండలం సోములాపురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి

ఉరవకొండ: ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను సైతం 99 శాతం నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నెరిమెట్ల గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ యోగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విశ్వకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సచివాలయ సమీపంలో పార్టీ జెండాను ఎగురవేసి, సచివాలయం వద్ద సంక్షేమ బోర్డును మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నెరిమెట్ల గ్రామంలో రూ.23 కోట్లతో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గ్రామంలో రైతులతో పాటు అన్ని వర్గాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజురు చేసిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సర్పంచ్ యోగేంద్రరెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో రికార్డు స్థాయిలో గ్రామంలో పక్కా ఇళ్లు నిర్మించడంతోపాటు, రోడ్లు ఊర్పాటు చేశామన్నారు. త్వరలోనే ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ శోభ, చంద్ర, ఉపసర్పంచ్ పార్వతయ్య, భోజరాజ్, వసంతరెడ్డి, లక్ష్మారెడ్డి, డీలర్ హనమంతు, అయ్యప్ప, పార్టీ రూరల్ కన్వీనర్ సుంకన్న, పట్టణ కన్వీనర్ ఏసీఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, ఎంపీడీఓ అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన

రాయదుర్గంటౌన్: అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, వచ్చే 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగనన్ను దీవించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 14వ సచివాలయం పరిధిలోని 23, 24 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు కౌన్సిలర్లు పద్మజ షబ్బీర్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల గ్రామంలో పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, మండల కన్వీనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, రేకులకుంట శివారెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మురహరి, కెంచానపల్లి సర్పంచ్ భారతి, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని గెనిగెర గ్రామంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎరడికెర గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ అంజినమ్మ, నాయకుడు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప మండలంలోని ఎర్రగుడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఈఓఆర్డీ మాధవరెడ్డి, సహకార సంఘ డైరెక్టర్ నారాయణస్వామి, సచివాలయ కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని పెద్ద కొట్టాలపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, వైస్ ఎంపీపీ మోదుపల్లి సునీతారాణి, సర్పంచు మోదుపల్లి రామాంజనేయులు, నాయకుడు లక్ష్మీనారాయణ, ఈఓఆర్డీఓ సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు భూమా కమలమ్మ, నాయకులు తిరుమలస్వామి, మోహన్, తిరుమలేష్‌నాయక్, దానునాయక్, శీనానాయక్, ఈఓఆర్డీ సదాశివ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని సోములాపురంలో గురువారం రాత్రి 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ సుదర్శనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా అజెండా అంశాలు ఆమోదం



కౌన్సిల్ మీట్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తున్న కౌన్సిలర్ బండి అజయ్

రాయదుర్గంటౌన్: కౌన్సిల్ సమావేశం దృష్టికి తెచ్చే సమస్యలను సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత అజెండాలోని 15 అంశాలను మున్సిపల్ సిబ్బంది చదివి వినిపించగా ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం అమృత్ 2.0 నిధుల మంజూరు, మున్సిపల్ కూరగాయల షాపింగ్ కాంప్లెక్స్ పైఅంతస్తులో రివైజ్ చేసిన అద్దెలకు సంబంధించి ప్రత్యేక అజెండాను కౌన్సిల్ దృష్టికి తెచ్చి ఆమోదించారు. కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, బండి అజయ్ అజెండాలోని కొన్ని అంశాలపై ఉన్న అనుమానాలు సమావేశం దృష్టికి తెచ్చి నివృత్తి చేసుకున్నారు. కూరగాయల షాపింగ్ కాంప్లెక్స్ పైఅంతస్తులో రూములకు గుడ్‌విల్ తగ్గిస్తే మంచిదని సూచించారు. అనంతరం జరిగిన జీరో అవర్‌లో కౌన్సిలర్లు సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గౌరీ దేవి ఊరేగింపు

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ, కల్‌హోళ, శ్రీధరఘట్ట, బొల్లనగుడ్డం గ్రామాల్లోని వివిధ అమ్మవారి ఆలయాల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న కడ్లే గౌరీదేవిని భక్తులు గురువారం ఘనంగా ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మహిళలు కడ్లే గౌరీదేవికి టెంకాయలు , పసుపు కుంకుమలు సమర్పించి మంగళహారతులతో స్వాగతించారు. అనంతరం కడ్లే గౌరీదేవి జలాభిషేకం నిర్వహించారు.

కణేకల్లు: మండలంలోని అంబాపురంలో గజగౌరీ ఉత్సవాలకు భక్తులు పోటెత్తారు. భారీ జనసంద్రం నడుమ గజగౌరి అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు కనుల పండువగా నిర్వహించారు. గురువారం వేకువజామున 5గంటల సమయంలో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో అమ్మవారికి విగ్రహాన్ని ఉంచి ఉదయం 10 గంటల వరకూ ఊరేగించారు. మహిళలు, బాలికలు హారతులు పట్టారు. అనంతరం హెచ్చెల్సీ కాలువ వద్ద నిమజ్జనం చేశారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని రామేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌరీదేవిని గురువారం మంగోటి చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పోలేపల్లిలో గ్రామ దేవత గౌరమ్మ జాతరను ప్రజలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ వాణిశ్రీ, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లు గ్రామంలో గౌరీదేవి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదాస జయంతి

గుమ్మఘట్ట: కనకదాసను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. మండలంలోని తాళ్లకెర గ్రామంలో కనకదాస జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, కురుబ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, బీటీపీ హనుమంత, మల్లికార్జున, పెద్ద క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని కల్లుదేవనహళ్లిలో కనకదాస జయంతి వేడుకలను కురుబలు గురువారం వైభవంగా నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వర, నాయకులు బసవరాజు, ముత్తన్న, శివకుమార్, భీమప్ప, చిక్కన్న, ఉమేష్, శివప్ప ఆధ్వర్యంలో కనకదాస చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం కనకదాస చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు.

కణేకల్లు: మండలంలోని గెనిగెర గ్రామంలో గురువారం కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనకదాసు చిత్రపటానికి మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ కో ఆప్షన్ సభ్యులు కురుబ మల్లిఖార్జున, రాజు, భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, కేజీ ఈరన్న తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చదువు కన్నా విలువైనది సంస్కారం



విద్యార్థులకు జేకేసీ సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



రజకులకు నగదు అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: చదువుకన్నా మానవత్వంతో కూడిన సంస్కారం ఎంతో విలువైనదని, అది మనిషిని ఉన్నత స్థానంలో నిలుపుతుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పెద్దలు, గురువులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే సీనియర్లు జూనియర్లు స్నేహభావంతో మెలగాలన్నారు. అనంతరం జేకేసీ విద్యార్థులకు విప్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, వైఎస్సార్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, డాక్టర్ షబ్బీర్, కేబీ అశ్వర్థకుమార్, వేపరాల రాఘవేంద్ర గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విప్ కాపు ఔదార్యం

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని పులకుర్తిలో రజకుల ఆరాధ్యదైవం మడవాళప్ప ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రూ.50 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో విప్‌ను ఘనంగా సన్మానించారు. అడిగిన వెంటనే సహాయం చేయడం పట్ల వారంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విప్ కాపు మాట్లాడారు.. గత 14 ఏళ్లుగా సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. 7,800 జంటలకు ఉచిత వివాహాలు, వేలమంది వృద్ధులకు కంటి ఆపరేషన్లు, చికిత్సలు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, విద్యార్థులకు బస్సు సౌకర్యం, రోగులకు ఉచిత అంబులెన్సులు, తాగునీటి ట్యాంకర్లు, ఆలయాల నిర్మాణాలకు విరాళాలు, విద్యార్థుల చదువులకు ప్రోత్సాహకాలు, క్రీడా రంగం అభివృద్ధికి కృషి చేసిన ఘనత తమ కుటుంబానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, ఎంపీటీసీలు శివలింగప్ప, గోవిందు, వైస్ సర్పంచ్ లక్ష్మన్న, పార్టీ నాయకులు పులకూర్తి చంద్ర, కాలువ తిమ్మారెడ్డి, రామూర్తిరెడ్డి, రాజన్నగౌడ, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సివిల్ రైట్స్‌పై అవగాహన

విడపనకల్లు: స్థానిక ఎస్సీ కాలనీలోని ఆర్డీటీ భవనంలో సివిల్ రైట్స్‌పై ఎస్సీలకు గుంతకల్లు డీఎస్పీ నరిసింగప్ప, ఎస్ఐ తిప్పయ్యనాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీలను కించపరిచినా, కులం పేరుతో దూషించినా, దాడులు చేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

బ్రహ్మసముద్రం: ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది.సూచించారు. గురువారం మండల కేంద్రంలో రిడ్స్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మసముద్రం తహసీల్దార్ వాణిశ్రీ , కళ్యాణదుర్గం సీఐ నాగరాజు ర్యాలీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పరుశురాముడు, ఎంపీడీఓ దాసానాయక్, రిడ్స్ ప్రజెక్ట్ మేనేజర్ మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంత్యుత్సవం

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డి, కొలిమిపాళ్యం గ్రామాల్లో గురువారం వాల్మీకి జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వాల్మీకి చిత్రపటాన్ని ట్రాక్టర్లో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించగా వందలాది మంది మహిళలు బోనాలతో తరలివచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల వాల్మీకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విడపనకల్లు: ఆంధ్ర సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టు వద్ద గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప గురువారం వాహనాల తనిఖీ చేశారు. సరిహద్దులో అక్రమ రవాణాను అరికట్టేలా గట్టి బందోబస్తు నిర్వహించాలని చెక్‌పోస్టు పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

బ్రహ్మసముద్రం: మండలంలోని పోలీస్ స్టేషన్‌ను కళ్యాణదుర్గం సీఐ ఎస్. నాగరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతలు, పెండిగ్ కేసులపై ఆరా తీశారు. ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ పరుశురాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణ పరిధిలోని మల్లాపురం రోడ్డు వద్ద గురువారం ఆటోను ద్విచక్రవాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ మధు గాయపడ్డాడు. మద్యం మత్తులో ఉన్న యువకుడు ద్విచక్రవాహనంలో వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టినట్టు స్థానికులు తెలిపారు. గాయపడ్డ ఆటో డ్రైవర్‌ను ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ట

కుందుర్పి: మండలంలోని నిజవళ్లి గ్రామంలో గురువారం వినాయక విగ్రహాన్ని గ్రామస్తులు, ఉపాధ్యాయుల సమక్షంలో ప్రతిష్ఠించారు. విగ్రహాన్ని రూ.10 వేలు వెచ్చించి గ్రామానికి చెందిన అంజినప్ప విరాళంగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచ్ ప్రభాకర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రమేష్ వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

బొమ్మనహాళ్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం మండలంలోని ఉద్దేహాళ్‌లో ప్రజలతో డీఎస్పీ సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్, మత్తు పదార్థాలు, మద్యం రవాణా వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సీఐ యుగంధర్, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ శివ పాల్గొన్నారు.

మా డిపాజిట్లు మాకివ్వండి

ఉరవకొండ: డిపాజిట్లు తిరిగి ఇవ్వాలంటూ ఉరవకొండ కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు పాలకవర్గ సభ్యుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని పాత గాంధీచౌక్ వద్ద ఉన్న కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు కార్యాలయంలో ఉపాధ్యక్షుడు చెంగలమహేష్ ఆధ్వర్యంలో డిపాజిటర్ల సమావేశం నిర్వహించారు. డిపాజిట్లు తిరిగివ్వాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24లోగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్యాంకు సీఈఓ కరణం వేదమూర్తి, బ్యాంకు డైరెక్టర్లు మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌లో ఇరుక్కున్న గ్రానైట్ లారీ

కణేకల్లు: స్థానిక హెచ్చెల్సీ వద్ద శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పైప్‌లైన్ లీకేజ్ ప్రాంతంలో ఓ గ్రానైట్ లారీ ఇరుక్కుంది. దీంతో అటుగా సంచరించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మల్లాపురం నుంచి గుంతకల్లుకు బుధవారం రాత్రి కణేకల్లు మీదుగా గ్రానైట్ తరలిస్తున్న లారీ పైప్‌లైన్ వద్దకు చేరుకోగానే వెనుకల చక్రాలు లీకేజీ ప్రాంతంలో కూరుకుపోయాయి. దీంతో వాహనం ముందుకు కదల్లేక అక్కడే నిలిచిపోయింది.